# 28

# సీనాయి పర్వతం మరియు సీయోను పర్వతం

## (12:18-29)

సీనాయి పర్వతం మరియు సీయోను పర్వతముల మధ్య వ్యత్యాసాన్ని తెలిపే ఈ వాక్య భాగం హెబ్రీ పత్రికకు "శిఖరాంతముగా" పిలువబడుతుంది.[1] ఈ గ్రంథంలో కనబడిన కొన్ని వాదములు, ప్రోత్సాహకరమైన మాటలు, విధానాలు 12:18-29లోనూ కనబడుతాయి. ఉదాహరణకు, హెబ్రీ పత్రిక అంతటిలోనూ గ్రంథకర్త పాత నిబంధనను ఉదహరిస్తూనే ఉన్నాడు. మన ప్రస్తుత వాక్య భాగంలోనూ - ఆదికాండము, నిర్గమకాండము, ద్వితీయోపదేశకాండము మరియు హగ్గయి గ్రంథం నుండి కొన్ని సంఘటనలు, మాటలు ఉదహరించబడ్డాయి. "దేవుడు తన గురించి తానే లేఖనాలలో ఉదహరించిన వాక్య భాగములపై మనం ప్రత్యేక దృష్టినియుంచాలి" అని Charles Hodge చెప్తున్నాడు.[2]

క్రొత్త నిబంధనలో ఉన్నవన్నియూ మేలైనవి అన్నది ఈ పత్రికలోని మరో ముఖ్య విషయం. 12:24లో "క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును," "హేబెలుకంటే మరి శ్రేష్ఠముగ పలుకు *ప్రోక్షణ* రక్తమునకును మీరు వచ్చియున్నారు" (నొక్కి చెప్పిది నాది) అని చూస్తున్నాము. అంటే, యేసు *శ్రేష్ఠమైన* మధ్యవర్తి మరియు ఆయన రక్తము *శ్రేష్ఠమైన* బలి అర్పణ. పాత నిబంధన రక్తము (జంతువుల రక్తము) ప్రజలను "పూర్ణులుగా" చేయలేకపోయింది గాని క్రొత్త నిబంధన రక్తము (యేసు రక్తము) అది చేయగలిగింది (23 వ.).

పత్రికలోని ఈ భాగంలో మనకు *శ్రేష్ఠమైన నిబంధన* ఉంది అన్న విషయం ప్రాముఖ్యముగా కనబడుతుంది. సీనాయి పర్వతం పాత నిబంధనకు సూచనగా ఉంటే, సీయోను పర్వతం క్రొత్త నిబంధనకు సూచనగా ఉంది. ఈ రెండు పర్వతముల మధ్యగల కొన్ని వ్యత్యాసాలను ఈ పాఠములో మనము చూద్దాము. తరువాత, వాక్యభాగం చివరిలో ఇయ్యబడిన కొన్ని సవాళ్ళను చూద్దాము.

### వ్యత్యాసములు (12:18-29)

తన పాఠకులు సీనాయి పర్వతము వద్దకు *"రాలేదని"* (18 వ.), వారు "సీయోను పర్వతము యొద్దకు వచ్చారని" (22 వ.). గ్రంథకర్త చెప్తున్నాడు. ఇది మారుమనస్సును గురించిన ఉదంతమునకు ఉపమాన రూప పదప్రయోగం. "సీయోను కొండకు రావడం" అనేది తన పాఠకులకు క్రైస్తవులవడం అను పద్ధతిని గుర్తు చేస్తుంది.

#### సీనాయి పర్వతం

దీని అసలు చదువరులు తిరిగి యూదా మతంలోకి వెళ్ళే యోచనలోనున్నారు. యూదులకు, సీనాయి పర్వతం వద్ద ఇయ్యబడిన ధర్మశాస్త్రం సంఘటనే వారి చరిత్రలో అత్యంత ప్రాధాన్యంగల సంఘటన. 18 నుండి 21 వచనాలు ఆ సంఘటన గురించే తెలియజేస్తున్నాయి (చూడు నిర్గమకాండం 19; 20:19; ద్వితీయోపదేశకాండము 4:11,

12; 5:23; 9:19). ఆ సంఘటనను ఏ పదాలు వర్ణించగలుగుతాయి?

(1) *శారీరకమైనది/లోక సంబంధమైనది.* సీనాయి పర్వతం భౌతికంగానున్న పర్వతం దానిని "స్పృశించి" తెలుసుకోగలము (18 వ.; చూడు 20 వ.). మోషే ప్రజలను హెచ్చరించినప్పుడు అతడు "భూమిమీదనున్నాడు" (25 వ.).

(2) *సమీపించదగ్గది.* ఈ పర్వతము స్పృశించదగ్గది కానీ ఆ సమయంలో తాకదగ్గది కాదు (20 వ.). ప్రజలు ఆ పర్వతం దగ్గరికి రాగలరు కానీ దాన్ని సమీపించలేరు. సమీపించితే మరణిస్తారు!

(3) *భయము కలుగజేసేది.* దాని శక్తిని చూడండి (18, 19, 21 వచనాలు). దాన్ని గురించి ఆజ్ఞాపించినవారి మాటలను వినండి (19, 20 వచనాలు). "నేను మిక్కిలి భయపడి వణుకుచున్నాను" అని మోషే అన్నాడు (21 వ.).

(4) *తాత్కాలికమైనది.* ఆ సమయంలో దేవుని స్వరం భూమిని వణికించింది (26 వ.). హెబ్రీ పత్రిక వ్రాయబడిన సమయానికి దేవుని శబ్దము *అన్నిటిని* చలింపజేసింది (26 వ.); శారీరక, లౌకిక విషయాలు ప్రత్యేకించి, (యూదులకు ప్రాముఖ్యమైన విధివిధానాలు) తొలగిపోయే విధంగా ఉండేవి.

సీనాయి పర్వతం యొక్క లక్షణాలను మరియొకసారి చూడండి. హెబ్రీ క్రైస్తవులు ఈ రకపు నిబంధనకు "రాలేదని" వాక్యభాగం చెప్తుంది.

**సీయోను పర్వతం**[3]

సీయోను పర్వతమును మనం ఎలా వివరించగలం? సీనాయి పర్వతమునకు భిన్నంగా, సీయోను పర్వతం ఈ మాటల ద్వారా వివరించబడుతుంది.

(1) *ఆత్మీయమైనది/పరలోక సంబంధమైనది.* క్రైస్తవులముగా "మనము ... పట్టణమునకు వచ్చియున్నాము" (22 వ.). అది ఏ పట్టణం? "దేవుడు దేనికి శిల్పియు, నిర్మాణకుడునైయున్నాడో, పునాదులుగల ఆ పట్టణమే" ఇది (11:10). మనం "పరలోక యెరూషలేమునకు" వచ్చియున్నాము (12:22). దేవుని సంఘ సభ్యులముగా, మన పేర్లు "పరలోకమందు వ్రాయబడియున్నవి" (23 వ.).

(2) *సమీపించదగ్గది.* మనము "దేవుని యొద్దకును ... యేసునొద్దకును" వచ్చియున్నాము (23, 24 వచనాలు). సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మలు దేవుని సన్నిధిలోనున్నాయి (23 వ.). దేవుని పట్ల మనం గొప్ప గౌరవాన్ని కలిగియుండి (28, 29 వచనాలు). ఆయన యొద్దకు మనం వెళ్ళాలని క్రొత్త నిబంధన బోధిస్తుంది (యాకోబు 4:8; చూడు హెబ్రీయులకు 7:19).

(3) *ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేది.* వణుకుచున్న, పొగరేగుతున్న, భయంగల్గుతున్నట్లుగానున్న పర్వతము యొద్దకు రావడానికి బదులు 12:22-24లోని పర్వతము యొద్దకు వస్తున్నాము:

> ఇప్పుడైతే సీయోనును కొండకును, జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతలయొద్దకును, పరలోకమందు వ్రాయబడి యున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును, క్రొత్త

నిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును హేబెలుకంటే మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చియున్నారు.

ఇప్పుడు "ఎంత భయంకరం" అని అరచుటకు బదులు "ఎంత అద్భుతం" అని అరవాలి!

(4) *శాశ్వతమైనది/నిత్యమైనది.* "మనము నిశ్చలమైన రాజ్యమును పొందియున్నాము" (28ఎ వ.). రాజ్యము/సంఘమునకు ఈ పదం సరిపోయినది (చూడు దానియేలు 2:44). "పాతాళ లోక ద్వారములు" దాని ఎదుట నిలువలేవు (మత్తయి 16:18) నేపథ్యాన్ని చూస్తే, ఈ పదజాలం పరలోక రాజ్యాన్ని సూచిస్తు ఉంది. (చలించలేని, నిశ్చలమైన రాజ్యమును హెబ్రీ క్రైస్తవులు పొందబోతున్నారన్నది ఇందులోని దాగున్న సత్యము. కాబట్టి వారు తమ విశ్వాసంలోను, క్రీస్తునందలి విధేయతలోనూ వారు కదలకుండా ఉండాలి!)

సీయోను పర్వత లక్ష్యణాలను మరోసారి చూడండి. "మీరు *ఇక్కడకు* వచ్చారు" అని పాఠకులు చెప్పబడ్డారు. ఇక్కడ దేవుని ఆశీర్వాదములున్నాయి. ఇక్కడే వారి భక్తియున్నది – మన భక్తి కూడా ఇక్కడే యుండాలి!

### సవాళ్ళు (12:24, 25, 28, 29)

సీనాయి పర్వతం కంటే సీయోను పర్వతం శ్రేష్ఠమైనది. కాబట్టి పాతనిబంధన కంటే క్రొత్త నిబంధన శ్రేష్ఠమైనది. యూదామతం కంటే క్రైస్తవ్యం శ్రేష్ఠమైనది. ముగింపులోని వాక్యములను బట్టి దైవావేశిత గ్రంథకర్త తన పాఠకులకు ప్రోత్సాహకర సవాళ్ళను యిస్తున్నాడు.

### ఆయన మాట విని ఆయనకు విధేయులైయుండుడి (12:24, 25, 29)

మనమాయన మాటలను వినకపోయినా లేక ఆయనకు విధేయులము కాకపోయినా, "పరలోకమునుండి బుద్ధి చెప్పుచున్న వానిని విసర్జించువారమవుతాము"[4] (25 వ.). మోషే (తక్కువవాడు) యొక్క మాటలను వినని ఇశ్రాయేలీయులు శిక్షించబడ్డారు. అయితే దేవుని (అధికుని) మాట వినని వారికి, లోబడనివారికి మరి ఇంకెంతటి అధిక శిక్ష ఎదురుగా ఉందో! "క్రొత్త నిబంధన" (24 వ.) దేవుని నుండి కలిగినది. దీన్ని మనం తిరస్కరిస్తే, "దహించు అగ్నియైన" దేవుని ఆగ్రహమునకు గురికావాల్సివస్తుంది (29 వ.)!

### కృతజ్ఞతతో ఆయన్ను ఆరాధించుదాము (12:28)

దేవుడు మనకు ఏం చేశాడోయని ఆలోచిస్తే (మనకు నిశ్చలమైన రాజ్యమును ఇయ్యడం కూడ) మనం కృతజ్ఞతతో నిండియుంటాము. ఇది కృతజ్ఞతాపూర్వక ఆరాధనకు దారి తీస్తుంది. ఇది "వినయ భయ భక్తులు" అనే పదముతో వివరించబడింది (28 వ.).

---

### ఉపదేశకులకు సూచనలు

సీనాయి పర్వతం మరియు సీయోను పర్వతమును గురించిన చిన్న పట్టిక క్రింద ఇయ్యబడింది. మీరు ఈ పాఠమును బోధిస్తున్నప్పుడు దీనిని తెల్ల బోర్డుపై లేదా, అట్ట ముక్కపై గాని వ్రాసి చూపించండి.

| సీనాయి పర్వతం | సీయోను పర్వతం |
| --- | --- |
| శరీరక/లౌకికమైనది | ఆత్మీయ/పరలోక సంబంధమైనది |
| సమీపించరానిది | సమీపించదగ్గది |
| భయమును కలిగించేది | ఆత్మీయ విశ్వాసాన్ని కలిగించేది |
| తాత్కాలికం | శాశ్వతం |

సూచనలు

[1]Neil R. Lightfoot, ACU extension class on Hebrews taught in Fort Worth, Texas, 26 October 1985. [2]Charles B. Hodge, Jr., *The Agony & Glory of the Cross* (Searcy, Ark.: Truth for Today World Mission School, 2007), 134. [3]సీయోను పర్వతం లేదా సీనాయి పర్వతం అనేది ఇక్కడ అలంకార రూపంలో యెరూషలేము పట్టణమును సూచించుటకు వాడబడింది (చూడు 1 రాజులు 8:1; 2 దినవృత్తాంతములు 5:2). [4]ఇది దేవుని సూచిస్తుంది కానీ వాక్యంలోని చివరి వచనాలు తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవునికి మధ్య ఎలాంటి భేదమును చూపవు.